ప్రజాశక్తి

ఆదివారం 28 జనవరి 2024   8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు

పేదల వ్యతిరేక

భూ ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలి

- భూసేకరణ చట్టాన్ని నీరుగారుస్తున్న ప్రభుత్వం
- వ్యవసాయ కార్మికు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

భూసేకరణలో పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూములకు నష్ట పరిహారం ఇవ్వలేమంటూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ అభివృద్ధి అనే ముద్దు పేరుతో వివిధ ప్రాజెక్టులు, పరిశ్రమలు, నేషనల్ హైవేలు, విమానాశ్రయాల పేరుతో పేదలు, దళితులకు చెందిన అసైన్డ్ భూములన్ని లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం లాక్కుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో పరిశ్రమలు, ప్రాజెక్టు నిర్మిస్తున్న చోట్ల వాటికి సేకరించే భూములు అత్యధిక శాతం పేదల అసైన్డ్ భూములను సేకరిస్తున్నారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ

▶ 2లో

ఎన్నికల ప్రచారంలో నేతలు

- గెలుపే లక్ష్యంగా వ్యూహాలు..ఎత్తుగడలు
- మంత్రులు ఇద్దరూ కొత్త నియోజకవర్గాల్లో కుస్తీలు
- అభ్యర్థులు ఖరారైన చోట్ల ప్రచారం మొదలు

దర్శిలో ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ప్రధాన పార్టీల నేతలు ఎన్నికల ప్రచారంలోకి వెళ్లారు. నియోజకవర్గాల్లో ప్రచారం మొదలు పెట్టారు. నిత్యం గ్రామాల్లోకి పోతున్నారు. వచ్చే రెండు నెలలూ ఎంతోకీలకం కావడంతో ఇప్పటి నుంచే ఏదో కార్యక్రమం పేరుతో గ్రామాల్లో ఎన్నికల కార్యక్రమాల్లోనే ఉన్నారు. వైసిపి, టిడిపి నుంచి ఇప్పటికే అభ్యర్థులుగా ఖరారైన నేతలు ప్రచారంలో ముందున్నారు. అభ్యర్థులుగా ఖరారు నియోజకవర్గాల్లో రాజకీయ ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రధానంగా వైసిపిలోనే అనిశ్చితి కొన సాగుతోంది. ఎందుకంటే ఇంకా మూడు నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఖరారు కాలేదు. ఇక మంత్రులు ఆదిమూలపు సురేష్, ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జునను సిట్టింగ్ నియోజకవర్గాల నుంచి తప్పించి కొత్తగా కేటాయించారు. కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోవీరికి టిక్కెట్లు కేటాయించారు. ఇక్కడ వారిద్దరూ పట్టుకోసం కుస్తీలు పడుతున్నారు. కొత్తగా అక్కడకు వెళ్లి ముందు అక్కడున్న వివాదాలు,పార్టీనేతల మధ్య ఉన్న గొడవలను సర్దుబాటు చేసుకోవాలి. ఈ క్రమంలోనే గ్రామాల్లో అన్నీ వ్యవహారాలు చూసుకోవాల్సి ఉంది.ముందుగా పరిచయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. నిన్నా మొన్నటి వరకూ బాలినేని జిల్లాకు దూరంగాఉన్నందున నియోజకవర్గాల్లోనూ అయోమయం నెలకొంది. సంతనూతలపాడు నియోజకవర్గ ముఖ్యనేతలతో బాలినేని సమావేశం నిర్వహించి మంత్రి నాగార్జున గెలుపుకోసం పనిచేయాలని సూచించారు. మంత్రులు ఇద్దరూ ఇపుడు మాజీమంత్రి బాలినేనిపై ఆధారపడ్డారు. వీరిద్దరికి ఇక్కడ టిక్కెట్లు ఇవ్వడం కూడా ఇష్టంలేదని ఆయన మాటల్లోనే తేలింది. అయినప్పటికీ పార్టీ గెలుపుకోసం పనిచేస్తామని ప్రకటించారు. ఏదేమైనా మంత్రులు ఇద్దరూ కొత్త నియోజకవర్గాల్లో ఎదురీదుతున్నారనే చర్చ ఉంది. నియోజకవర్గాల్లో గెలుపు కోసం అవసరమైన పట్టు సాధించాలి. ద్వితీయశ్రేణి నేతలనుదారిలోకి తెచ్చుకోవడానికే చాలా సమయం పడుతుంది. సంతనూతలపాడు నియోజకవర్గంలో చూస్తే సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్‌బాబు ఇంకా ప్రయత్నాల్లోనే ఉన్నారు. ఆయన నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు.మంత్రి

▶ 2లో

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు

జగన్, చంద్రబాబు ఏం చేశారో చెప్పాలి

- మెయింటెన్స్ సరిగా లేకే ఈ దుస్థితి
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి
- పిసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిల గుండ్లకమ్మ ప్రాజెక్టు సందర్శన

గుండ్లకమ్మను ప్రాజెస్టును సందర్శిస్తున్న పిసిపి అధ్యక్షురాలు షర్మిల

ప్రజాశక్తి మద్దిపాడు

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు సిఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ఏం చేశారో చెప్పాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిల ప్రశ్నించారు. మండల పరిధిలోని గుండ్లకమ్మ ప్రాజెక్టును శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా రూ. 750 కోట్లతో గుండ్లకమ్మ ప్రాజెక్టును నిర్మించారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒంగోలు పట్టణంతోపాటు పలు గ్రామాలకు తాగునీరు, వేల ఎకరాల్లో సాగు నీరు అందుతుందన్నారు. మూడు టిఎంసిల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టుకు సంబంధించిన ఓ గేటు 16 నెలల క్రితం కొట్టుకు పోయినట్లు తెలిపారు. మూడు నెలల క్రితం మరో గేటు కొట్టుకు పోయిందన్నారు. కేవలం మెయింటెన్స్ లేక పోవడం వల్ల ప్రాజెక్టుకు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. టిడిపి వాళ్ళ జలయజ్ఞంలో అవినీతి కారణంగా ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయని ఆరోపిస్తున్నారని, రాజశేఖర్ రెడ్డి నిర్మిస్తేనే ఈ ప్రాజెక్టు ఉందని, టిడిపి వారు ప్రాజెక్టుకు ఏం చేశారు చెప్పాలని ఆమె డ డిమాండ్ ఈ ప్రాంత ప్రజలు రాజశేఖర్ రెడ్డిని దేవుడు లాగా చూస్తున్నారంటే అందుకు కారణం ఈ ప్రాజెక్టేనని తెలిపారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు వైపు తిరిగి కూడా చూడలేదన్నారు. సిపిఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తున్నామని చెబుతున్నారే తప్ప ఆచరణలో అది జరగడం లేదన్నారు. ఈ ఐదేళ్లలో మెయింటెన్స్‌కు నిధులు కేటాయించ లేదన్నారు. సంబంధిత నీటిపారుదల శాఖ మంత్రి డ్యాన్సులు చేస్తాడు తప్ప పని చేయరని ఘాటుగా విమర్శలు చేశారు. ప్రస్తుతం ఒంగోలు పట్టణంలో తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించుకుంటే ప్రాజెక్టు ఉండదని పేర్కొన్నారు. రూ.10 కోట్లు కేటాయించి మరమ్మతులు, రీప్లేస్ చేసుకుంటే ప్రాజెక్టు నిలబడుతుందని నీటిపారుదల శాఖ ఎస్ఇ చెప్పారని తెలిపారు. చంద్రబాబు, జగన్ ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకోవడమే సరిపోతుందనీ ప్రజా సమస్యలు వీరికి పట్టవని మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టు కూడా ముఖ్యమైన ప్రాజెక్ట్ అని రాజశేఖర్ రెడ్డి హయంలోని 60 శాతం పూర్తయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి

▶ 2లో

ముఖ్యమంత్రి చేతుల మీదుగా

త్వరలో ఇంటి పట్టాల పంపిణీ : బాలినేని

ప్రజాశక్తి-చీమకుర్తి

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలినేని , మంత్రి నాగార్జున

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలో ఒంగోలులో 25వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయిస్తున్నట్లు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి తెలిపారు. చీమకుర్తిలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయం భవనాన్ని మంత్రి మేరుగ నాగార్జునతో కలిసి బాలినేని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు వస్తేనే ఒంగోలు వస్తానని చెప్పాననీ, అన్నమాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇళ్ల స్థలాల కొనుగోలుకు రూ.210 కోట్లు కేటాయిం చారన్నారు. రాబోవు ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేస్తేనే ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయన్నారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదిం చాలన్నారు. అందరికీ అందు బాటులో ఉండి సేవ చేసుకుంటానన్నారు. సంక్షేమ పథకాలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని 12 నియోజకవర్గాలు, రాష్ట్రంలో 175 సీట్లను వైసిపి కైవసం చేసు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శిమాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, డాక్టర్ జవహర్, చలువాదీ బదరీ నారాయణ, మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్లు బి. వెంకటరెడ్డి, మాణిక్యం, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, కౌన్సిలర్లు తప్పెట బాబూరావు, పత్తికోటేశ్వరరావు, ఎ. రామబ్రహ్మం, సోమా శేషాద్రి, వెంకటరావు, భీమన వెంకటరావు, ఎస్‌కె. యస్‌ధాని, ఎస్‌కె.ఖాజా, సులోచన, గంగయ్య, సుందరరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, వైసిపి నాయకులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి,చిన్నపురెడ్డి వెంకట రెడ్డి, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, అయ్యపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల వ్యతిరేక భూ ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అసైన్డ్ చట్టాన్ని సవరించి చట్టం చేసిందన్నారు. మళ్లీ ఈ ప్రభుత్వమే అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా నష్టపరిహారం ఇవ్వలేమని పేదలకు, దళితులకు నష్టం జరిగేలా చేయడం ఏమిటని ప్రశ్నించారు. 2013 భూసేకరణ పునరావాస చట్టాన్ని నీరుగార్చి దళితుల భూములకు చట్టబద్ధంగా నష్టపరిహారం ఇవ్వకుండా కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు కుట్ర చేస్తుందన్నారు. బిజెపి రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత భూమిని కూడా సరుకుగా మార్చి భూ చట్టాలన్నింటికీ పాతర వేసిందన్నారు. పేద రైతులు, దళితుల చేతుల్లో ఉన్న భూములన్నీ బలవంతంగా లాక్కుంటున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములు పొందిన దళితులకు హక్కులు కల్పించి ధనిక రైతులుగా, సంపన్నులుగా మార్చుతామని గొప్పలు చెప్పి మరో పక్క అదే దళితులను వారి భూముల నుంచి దూరం చేసే చర్యలకు పాల్పడుతున్నదన్నారు. పేదల హక్కులను కాలరాస్తూ అసైన్డ్ లబ్ధిదారులు కోర్టుకు వెళ్ళరాదని ఆర్డినెన్స్ జీవో నెంబర్ 23 తెచ్చిందని తెలిపారు. ఈ ఆర్డినెన్స్ వెంటనే రద్దుచేసి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పట్టాదారులకు సమానంగా అసైన్డ్ భూములకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ అవసరాలు, పరిశ్రమలు ప్రాజెక్టుల పేరుతో అసైన్డ్ భూములను సేకరించే సందర్భంగా మార్కెట్ రేటుకు నాలుగు రెట్లు అదనంగా లబ్ధిదారులకు పరిహారం ఇవ్వాలని 2013 భూ సేకరణ చట్టంలో ఉందన్నారు. ఈ చట్టం అమల్లో ఉండగా పక్కనపెట్టి రాష్ట్రంలో భూసేకరణ సందర్భంగా పట్టా భూములతో సమానంగా నష్ట పరిహారం ఇవ్వలేమని ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌తో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందదన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జాలా అంజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే సామాన్యుల జీవితాల్లో సంపూర్ణంగా మార్పులు రావన్నారు. రాష్ట్రంలో కొద్దిమంది వ్యక్తుల చేతుల్లోనే భూమి కేంద్రీకతం అవుతుందన్నారు. ఈ భూములను సాగు చేసే పేదల చేతుల్లోకి తేవాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరగాలన్నారు.పేదల చేతుల్లో ఉన్న భూములను బలవంతంగా గుంజుకునే చట్టాలు, ఆర్డినెన్స్‌లు చేయడం దుర్మార్గమనిన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందన్నారు. దళితులు, గిరిజనులపై జరుగుతున్న అకత్యాలను అరికట్టటంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, కెజిజమస్తాన్, వెల్లంపల్లి ఆంజనేయులు, కంకణాల వెంకటేశ్వర్లు, బడుగు వెంకటేశ్వర్లు, గుమ్మా బాలనాగయ్య, ఉబ్బా వెంకటేశ్వర్లు, అంగలకుర్తి బ్రహ్మయ్య, ఈదర సుబ్బారావు, ఎం.రామాంజనేయులు పాల్గొన్నారు.

స్థలదాత అభినందనీయులు: ఎంపిపి

ప్రజాశక్తి-పొదిలి

మర్రిపూడిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కావడానికి అవసరమైన స్థలం ఇచ్చి సహకరించిన మాజీ సర్పంచ్ ఇనుకొల్లు పిచ్చిరెడ్డి అభినందనీయులు అని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ పిచ్చిరెడ్డిని ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధి కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. స్థలదాత ఇనుకొల్లు పిచ్చిరెడ్డి మాట్లాడుతూ కళాశాల ఆహ్లాదకరంగా ఉండాలంటే మొక్కలు పెంచాలని అన్నారు. దీనికోసం ప్రహరీ గోడ నిర్మాణం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో వగ్గంపల్లి వెంకట సుబ్బారావు, కళాశాల స్థలదాత ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, ప్రిన్సిపాల్ తారక్‌నాథ్, ఎంఇఒ-2 ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు కదిరి భాస్కర్, సుబ్బయ్య, మాజీ ప్రధానోపాధ్యాయులు బిఎల్ఎన్ శాస్త్రి, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎంపీపీ

'బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక'

ప్రజాశక్తి-రాచర్ల: రాచర్ల మండలం రాచర్ల జన్మభూమి భవనంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు, ఎమ్మెల్సీ కె లక్ష్మణరావు రచించిన 'బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక' అనే పుస్తకాన్ని రాచర్ల మండల విద్యాశాఖ అధికారి గిరిధర శర్మ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పీ స్వరూపరెడ్డి, జిల్లా అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంఈఓ గిరిధర శర్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జెవివి రాష్ట్ర నాయకులు పీ స్వరూపారెడ్డి, జిల్లా అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాచర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఎల్ రామనాయక్, యుటిఎఫ్ ప్రకాశం జిల్లా కార్యదర్శి పి రమణారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి పి సుధీర్ కుమార్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక సభ్యులు ఎం శ్రీనివాసులు, జి శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన నిరుద్యోగ మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ కార్పొరేషన్, అభి టెక్నాలజీస్ సంయుక్తంగా కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాల నిరుద్యోగ మహిళలకు యర్రగొండపాలెంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (పిటిజి చెంచు)లో అసిస్టెంట్ ఫ్యాషన్ డిజైనర్ శిక్షణ ఇస్తున్నట్లు రీజనల్ కో-ఆర్డినేటర్ షేక్ యూసఫ్ శనివారం తెలిపారు. ఏడో తరగతి విద్యార్హత కలిగి ఉండి 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్న గిరిజన మహిళలకు రెండు నెలలు పాటు ఉచిత భోజనం, హాస్టల్ వసతితో కలిపి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తుతో పాటు విద్యార్హత సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, తెల్లరేషన్ కార్డు జిరాక్స్‌లు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు అందజేయాలని కోరారు. ఫ్యాషన్ డిజైనర్‌తో పాటు అదనంగా కంప్యూటర్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, జాబ్ స్కిల్స్ ఉచితంగా నేర్పనున్నట్లు తెలిపారు. వివరాలకు 9493835652, 6301706964 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో నేతలు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి నాగార్జునకు సహకరించడం లేదు.దీంతో ఇక్కడ పరిస్థితి భవిష్యత్‌లో ఎలా ఉంటుందోనన్న చర్చ ఉంది. కొండపిలో ఈ పరిస్థితి లేకపోయినా పార్టీ రెండు మూడు వర్గాలుగా చీలిపోయిది. వీరందరినీ కలుపుకుని పోవడం సవాలుగానే మారింది. మిగతా చోట్ల చూస్తే దర్శిలో ఇన్‌ఛార్జి బూచేపల్లి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టేశారు.సంక్రాంతికి ముందు ఎడ్ల పందేలు పెట్టారు. భారీగా హంగామా చేశారు. ఇపుడు మీ కోసం శివన్న పేరుతో గ్రామాల్లో పర్యటనలు ఏర్పాటు చేశారు. ఆరంభం రోజునే భారీ ర్యాలీ నిర్వహించారు.వైపాలెంలో చంద్రశేఖర్, కనిగిరిలో దొద్దాల నారాయణ తదితరులు ప్రచారంలోకి వెళ్లారు. ఇక్కడా అసమ్మతులు తప్పడం లేదు. సహకారాలు కొందరి నుంచి ఉంటే కొందరు దూరంగా ఉంటున్నారు. ఒంగోలులో బాలినేని పోటీకి సన్నాహాలు చేసుకుంటున్నారు. గిద్దలూరు, మార్కాపురంలో ఇంకా అభ్యర్థులు ప్రకటించలేదు. టిడిపి విషయానికి వస్తే దర్శి జనసేనకు కేటాయించారు. మిగతాచోట్ల అభ్యర్థులు దాదాపుగా ఖరారయ్యారు. అందరూ ఈపాటికే ప్రచారంలో ఉన్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో గ్రామాల్లో ఎప్పటి నుంచో తిరుగుతున్నారు. అందరూ ప్రచారంలో ఈపాటికే ఏదో రూపంలో గ్రామాలన్నీ తిరిగారు. ముందే అభ్యర్థులు ఖరారైనందున ఈసారి టిడిపి నుంచి అందరూ ఏదో కార్యక్రమాలు పేరుతో జనంలోనే ఉంటున్నారు. ఒంగోలులో జనం కోసం జనార్దన్ పేరుతో కార్యక్రమం మొదలు పెట్టారు. చంద్రబాబు అరెస్టు తర్వాత బెయిల్‌పై వచ్చే వరకూ టిడిపి నేతలు ఆసమయాన్ని ఆందోళనల రూపంలో బాగా వినియోగించుకున్నారు. ఇపుడు జనసేనతో పొత్తు ఖరారైనందున రాజకీయ సమీకరణల్లోనూ మార్పులు స్పష్టంగా ఉన్నాయి. బలం పెరిగిందనే ఊపులో టిడిపి నేతలు ఉన్నారు.అయితే రెండు పార్టీల్లోనూ ఎంపీ అభ్యర్థులు ఖరారు కాలేదు. ఎంపీ మాగుంటకు వైసిపి అధిష్టానం టిక్కెట్ ఇచ్చే ఆలోచనలో లేదు. ఇంకా ఎదురుచూస్తున్నారు. జాబితాలో పేరు వస్తే సరి. లేకుంటే ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించడం అనివార్యమనే ఆలోచనలో మాగుంట ఉన్నారు. వైసిపిలో రాకుంటే టిడిపి వస్తారనే అంచనాల్లోనూ ఎలాంటి సందేహాలు కనిపించడం లేదు. ఇక టిడిపి కూడా బలమైననేతల కోసం ఎదురు చూస్తోంది. ఇపుడు కాంగ్రెస్ పాత్ర ఎలా ఉంటుందనే చర్చ కూడా వచ్చేసింది. పిసిసి అధ్యక్షురాలు షర్మిల జిల్లాలో పర్యటించారు. మూడు పార్టీలనేతల నైజాన్ని ఎండగట్టారు. సిఎం జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇపుడు కాంగ్రెస్ వైపు ఎవరైనా వెళతారా? అనే చర్చ కూడా ముందుకొచ్చింది. రెండు పార్టీల్లో టిక్కెట్ రాని నేతలు వెళ్లినా వెళ్లే అవకాశాలున్నాయి. దీనికి ఇంకా సమయం పట్టేలా ఉంది.

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు జగన్,చంద్రబాబు ఏంచేశారో చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అవుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయని చెప్పారు. అనంతరం ప్రాజెక్టు వద్దకు వచ్చిన విద్యార్థులతో తాను ఎవరినీనని అడగగా వైఎస్. షర్మిల అంటూ విద్యార్థులు సమాధానం చెప్పడంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వారితో రెండు నిమిషాలు ముచ్చటించారు. షర్మిల వెంట రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, ఆళ్ల రామకష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వైఎస్‌ఆర్ బీమా నగదు పంపిణీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల: కొనకనమిట్ల గ్రామానికి చెందిన నుంజల బాలకోటయ్య కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం కింద నామినీ నుంజల భూలక్ష్మమ్మకు మట్టి ఖర్చుల నిమిత్తం సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఉడుముల శ్రీనివాసరెడ్డి రూ.10 వేల నగదును ఆమెకు శనివారం అందజేశారు. నుంజల బాలకోటయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందిన విషయం విదితమే. నామినీకి ఇవ్వాల్సిన మిగతా అమౌంట్ రూ.90 వేలను భార్య భూలక్ష్మమ్మ బ్యాంక్ అకౌంట్‌లో త్వరలో జమ చేయనున్నట్లు తెలిపారు. వీరితోపాటు సచివాలయ కన్వీనర్ పి వెంకటేశ్వర్లు, వాలంటీర్ పి భక్తాంజనేయులు తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME

I, **Nalluri Nanjaiah** (OLD NAME) S/O.**Sriramulu**, 2-2B, Main Road, Managamuru, Prakasam District, Pin - 523225, Andhra Pradesh, India, have changed my name from **Nalluri Nanjaiah** (Old Name) to **Nalluri Anjaneyulu** (New Name) Hence forth iam being called as **NALLURI ANJANEYULU** for all purposes.

CHANGE OF NAME

I, **Nalluri Nanjaiah** (OLD NAME) S/O.**Sriramulu**, 2-2B, Main Road, Managamuru, Prakasam District, Pin - 523225, Andhra Pradesh, India, have changed my name from **Nalluri Nanjaiah** (Old Name) to **Nalluri Anjaneyulu** (New Name) Hence forth iam being called as **NALLURI ANJANEYULU** for all purposes.

Notice under Order 1 Rule 10 (2) of CPC

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : KANDUKUR

I.A.No. 672 / 2023
O.S.No. 76 / 2011

Avula Ankireddy and 3 others - Petitioners / Plaintiffs

Vs

Avula Ankamma (died) and others - Respondents / Defendants

To,
R11. **Choda Ravi Chandra Reddy,**
S/o **Chandra Sekhara Reddy,**
Cultivation and resident of Jangamvaripalli Village, H/o Arivemula, C.S.Puram Mandal, Prakasam District.

Sir,

Whereas above petitioners have filed above petiton against you seeking the Hon'ble court to implead you as defendant in the above suit the same is stands posted on **06.02.2024** for notice to you. Hence, you are hereby directed to take this notice appear before Hon'ble court on the above date at **10.30** A.M. either in personally or through your advocate and state your objections if any on the above petition. Otherwise Hon'ble court will decide the above petition on exparte.

K.V.Lakshmi Narayana
Advocate for petitioner

NOTICE UNDER ORDER 5,ROLE 1&5OF C.P.C

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం.140/2020

గజ్జల పెద్ద కోటిరెడ్డి .... వాది

Vs

తోట జగదీష్ ... ప్రతివాది

ప్రతివాది :
తోట జగదీష్ , తండ్రి వెంకటేశ్వర్లు,
R/o ప్రగతి బజార్, పొదిలి రోడ్డు,
డోర్ నెంబర్.4-1361, దరిశి గ్రామం, మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్‌న వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీస్ నిమిత్తం తేదీ: 02-02-2024 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, ప్లీ డ ర్ ద్వారా గాని పై కోర్టు వారు ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియజేసుకొ నగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

వాయిదా తేది: 02.02.2024

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాది తరుపు న్యాయవాది,
దరిశి.
సెల్ : **9032270354**

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA NO : 2/2019,
ఇన్
OS NO : 2/2019

షేక్ మహమ్మద్ నిస్సార్ సుల్తానా మరియు ఇతరులు ..... వాదులు/ పిటీషనర్స్

మరియు

గుంజి సురేష్ బాబు మరియు 18 మంది ఇతరులు . ...ప్రతి వాదులు/రెస్పాండెంట్స్

To
12 ప్రతివాది/రెస్పాండెంట్
షేక్ రఫీ, తండ్రి కాలేషావలి, రెండవలైన్
గోపాల్ నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై దావా/ పిటీషన్ లో ఎన్ని పర్యాయములు మీ అడ్రస్ కు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా సమన్లు పంపిననూ అవి తిరస్కరణ అయినవి. సమన్లు జారీ జరిగి ఉండనందున ఈ ప్రకటన ద్వారాకోర్టు వారి ఉత్తర్వులతో తెలియజేయునది ఏమనగా తేది : 07-02-2024న ఉదయం 10:30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీలాయర్ గారి ద్వారాగాని హాజరు కావలసినది లేనియెడల మీ పరోక్షములో దావా/ పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయడ మైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 07-02-2024

ఇట్లు
అళ్ళ హరిబాబు
అడ్వకేట్, ఒంగోలు
ప్రకాశంజిల్లా

నోటీసు

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA NO : 3/2019,
ఇన్
OS NO : 2/2019

షేక్ మహమ్మద్ నిస్సార్ సుల్తానా మరియు ఇతరులు ..... వాదులు/ పిటీషనర్స్

మరియు

గుంజి సురేష్ బాబు మరియు 18 మంది ఇతరులు ....ప్రతి వాదులు/రెస్పాండెంట్స్

To
12 ప్రతివాది/రెస్పాండెంట్
షేక్ రఫీ, తండ్రి కాలేషావలి, రెండవలైన్
గోపాల్ నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా

పైదావా/పిటీషన్‌లో ఎన్ని పర్యాయములు మీఅడ్రస్ కు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా సమన్లు పంపిననూ అవి తిరస్కరణ అయినవి. సమన్లు జారీ జరిగి ఉండనందున ఈ ప్రకటన ద్వారాకోర్టు వారి ఉత్తర్వులతో తెలియజేయునది ఏమనగా తేది 07-02-2024 న ఉదయం 10:30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని హాజరు కావలసినది లేనియెడల మీ పరోక్షములో దావా/ పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 07-02-2024

ఇట్లు
అళ్ళ హరిబాబు
అడ్వకేట్, ఒంగోలు
ప్రకాశంజిల్లా

సమిష్టిగా పని చేయాలి: కందుల

ప్రజాశక్తి-కొనకనమిట్ల

గ్రామస్థాయిలో కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేసి టిడిపిని గెలిపించాలని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రేగుమానిపల్లి, ఎదుర్రాళ్లపాడు, తువ్వపాడు పంచాయతీలలో బూత్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు ప్రతి ఇంటికీ తిరిగి ఆరు గ్యారంటీల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మారబోయిన బాబూరావు, పొదిలి మాజీ ఎఎంసి చైర్మన్ రామలింగయ్య, మాజీ కన్వీనర్లు కనకం నరసింహారావు, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, బీసీ సెల్ నాయకులు అంకాల రోశయ్య, నాయకులు జవాజి భాషాపతినాయుడు, ముప్వ కాటమరాజు, కోడె గురవయ్య, కోటేశ్వరరావు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల

ఎన్నికల హామీని నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-దర్శి

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దర్శికి తాగునీటి సౌకర్యం కల్పించలేదని విమర్శించారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా తాగునీటి సమస్య ఉందని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు (ఇన్‌సెట్లో) మల్లయ్య (ఫైల్)

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. మిట్టపాలెం గ్రామానికి చెందిన నక్కా, మూడో మల్లయ్య (65) తన పొలంలో వేసిన టమాటాలను కోయిస్తున్నాడు. అయితే తన పొలం గుండా పెద్ద కరెంటు లైన్ స్తంభం వెళ్లింది. అయితే దానిని తాకినా విద్యుత్ షాక్ తగిలేది కాదు. దీంతో ఆ స్తంభానికి పెద్ద ప్రాధాన్యత ఇవ్వకుండా పొలంలో పనులు చేసేటప్పుడు ఆ విద్యుత్ స్తంభానికి కూలీలు, రైతులు తాకుతూనే ఉంటారు. అలాగే బోడి మల్లయ్య కూడా విద్యుత్ స్తంభాన్ని తాకాడు. అంతే ఆ స్తంభానికి విద్యుత్ ప్రసారం కావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న త్రిపురాంతకం ఎస్ఐ సుదర్శన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాదయాత్రకు సహకారం అందిస్తాం: కందుల

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టాలని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, నిర్వాసితులను మెరుగైన ప్యాకేజీతో ఆదుకోవాలని కోరుతూ జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ చేపట్టబోయే పాదయాత్ర ఈ నెల 28వ తేదీ ఆదివారం సాయంత్రం నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఇమ్మడి కాశీనాథ్‌ను శనివారం కలుసుకున్నారు. ఈ చేపట్టిన పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో తమ కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొనేలా సహకరిస్తామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో వైసిపి ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇరువురూ చర్చించుకున్నారు.

కేజీబీవీ పాఠశాలలో బాలిక అదృశ్యం

ప్రజాశక్తి-సిఎస్ పురం

స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం ఓ బాలిక అదృశ్యమైంది. సిఎస్ పురంలోని ఒడియరాజు నగర్‌కు చెందిన వలెపు అనూష స్థానిక కేజీబీవీలో ఏడో తరగతి చదువుతోంది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి పాఠశాలలో బాలిక కనిపించకపోవడంతో పాఠశాల సిబ్బంది బాలిక అదృశ్యమైన విషయాన్ని తల్లిదండ్రులకు తెలియపరచగా వారు తమ వద్దకు రాలేదని సమాధానం చెప్పారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ రేష్మ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాలిక తల్లిదండ్రులు శ్రీశైలంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పామూరు సిఐ రామ్‌నాయక్, సిఎస్ పురం ఎస్ఐ అనిల్‌కుమార్‌లు కేజీ బీవీ పాఠశాలకు వెళ్లి బాలిక అదృశ్యం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బాలిక ఆచూకీ తెలుసుకునేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

'ఇడమకంటి'కి బూచేపల్లి పరామర్శ

ప్రజాశక్తి-దర్శి

మాజీ ఎఎంసీ చైర్మన్, మాజీ వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు ఇడమకంటి వేణుగోపాల్‌రెడ్డిని దర్శి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. వేణుగోపాల్‌రెడ్డి ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసి శనివారం తాళ్లూరులోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వెంకటేశ్వర్లురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తూము సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, గోళ్లపాటి మోషే ఉన్నారు.

ఇమడకంటిని పరామర్శిస్తున్న బూచేపల్లి

నేడు ఎండ్లూరి సుధాకర్ స్మారక సాహిత్య సభ

ప్రజాశక్తి-ఒంగోలు: ప్రముఖ కవి, ప్రఖ్యాత సాహితీవేత్త, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ ఎండ్లూరి సుధాకర్ గారి రెండో వర్ధంతిని పురస్కరించుకొని స్మారక సాహిత్య సభను జనవరి 28 ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఒంగోలు శ్రీనగర్ కాలనీలోని డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు విజ్ఞాన భవన్లో నిర్వహించనున్నట్లు జానుడి-సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ముఖ్య వక్తలుగా ప్రముఖ కవయిత్రి గంగవరపు సునీత, బెంగళూరుకు చెందిన సాహితీవేత్త నాతాని హనుమంతరావు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. జిల్లాలోని కవులు, సాహిత్య అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

15 కిలోల వెండి అపహరణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం చదలవాడలోని ప్రసిద్ధిగాంచిన శ్రీరఘునాయక దేవస్థానంలో గుర్తుతెలియని వ్యక్తులు 15 కిలోల వెండి ఆభరణాలు అపహరించారు. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వాన్‌మెన్ కథనం ప్రకారం.. అర్ధరాత్రి 12.45 గంటల సమయంలో గుడి తలుపులు తీసి ఉన్నాయి. దీంతో వెంటనే గుమాస్తా శ్రీనివాసరావుకు ఈ విషయం గురించి సమాచారం అందించాడు. శ్రీనివాసరావు గుడివద్దకు వచ్చే సరికి గుర్తుతెలియని వ్యక్తులు కారులో పరారయ్యారు. ఇఓ దొంతా అనిల్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ హరిబాబు గుడివద్దకు వచ్చి పరిశీలించారు. గుడి తాళాలు పగలగొట్టి సిసి కెమెరాలు తొలగించి ఉన్నాయి. సిఐ రాజమోహన్ శనివారం ఘటనా స్థలాన్ని పరిశీలించి చోరీ జరిగిన తీరును సిసి కెమెరాల్లో పరిశీలించారు. క్లూస్ టీం సిబ్బందిని పిలిపించి ఘటనా స్థలంలో వేలిముద్రలు సేకరించారు. చోరీ గురించి సమాచారం తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ శ్రీధర్‌బాబు దేవస్థానాన్ని సందర్శించి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి దోషులను పట్టుకుంటామన్నారు. అదేవిధంగా ఒంగోలు డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి, సిసిఎస్ సిఐ విజయకృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తులు సుమారు 15 కిలోల ఆభరణాలు అపహరించినట్లు ఆలయ ఇఓ అనిల్ కుమార్ పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-కనిగిరి

గతేడాది నవంబర్ 18,19,20వ తేదీలలో గుంటూరు జిల్లా కాకానిలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ 14 సంవత్సరాల బాలికల సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనపరచిన దిరిశవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె ప్రసన్న జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్ జ్యోతిబాబు తెలిపారు. సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ప్రసన్న ఫిబ్రవరి మూడో తేదీ నుంచి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. పోటీలకు ఎంపికైన కె ప్రసన్నను వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్ జ్యోతిబాబును పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాసరావు, గణిత ఉపాధ్యాయుడు కె రమణయ్య, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

విద్యార్థిని ప్రసన్నను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అభివృద్ధి చేస్తా.. ఆదరించండి: దద్దాల

ప్రజాశక్తి-కనిగిరి

మాజీ కేంద్రమంత్రి పులి వెంకటరెడ్డి కోడలు పులి లక్ష్మి, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్‌రెడ్డిలతో పాటు వాసవీ సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు కనమర్లపూడి లక్ష్మీ మోహన్, పలువురు వైసీపీ నాయకులను వారి నివాసంలో కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని, వైసీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు మడతల కస్తూరిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సూరసాని మోహన్‌రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు అయితా సుబ్బయ్య, ఎంపీటీసీ నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు దేవకి రాజీవ్, కో ఆప్షన్ సభ్యులు చింతం శీను, వైసిపి నాయకులు మూలె గోపాల్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, గోవర్ధన్‌రెడ్డి, సిద్దారెడ్డి బాబు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, గంజి వెంకటేశ్వర్‌రెడ్డి, గొట్టిళ్ల శీను, వీరరెడ్డి బ్రహ్మారెడ్డి, రమణ భాస్కర్‌రెడ్డి, ములె రాజశేఖర్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కత్తి, మురబోయిన మహేంద్ర, పండు, నారాయణ, పిల్లి రమణారెడ్డి, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

దేవకి వెంకటేశ్వర్లును కలిసిన దద్దాల

సమస్యలు పరిష్కారానికి విఓఎల ఆందోళన

ప్రజాశక్తి-మార్కాపురం

డిఆర్‌డిఎ-వైకెపి మండల పరిధిలోని విఓఎలు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేశారు. శనివారం స్థానిక ఎపిఎంఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ నెల 30, 31 తేదీల్లో విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి విఓఎల ధర్నా, వంటా వార్పు కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. విఓఎల మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని కోరారు. హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కోరారు. వీటితో పాటు విఓఎల సంఘం చేసిన పది డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎపిఎంఓ టి చందనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ జిల్లా నాయకులు డికెఎం రఫీ, పి రూబెన్, విఓఎలు రంజాన్‌బీ, కాశింబీ, జ్యోతి, సరళ, శైలజ, దివ్యలతో పాటు మండలంలోని వివిధ గ్రామ సంఘాల విఓఎలు పాల్గొన్నారు.

ఎపిఎంఓ చందనకు వినతిపత్రం అందజేస్తున్న విఓఎలు

ఉత్తమ అధ్యాపకుడిగా అల్లూరయ్య

ప్రజాశక్తి-కొమరోలు: ప్రకాశం జిల్లా కొమరోలు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్రం అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న అబ్బూరి అల్లూరయ్య కలెక్టర్ నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒంగోలు లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కొమరోలు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నంద్యాల శ్రీనివాసులు, తోటి అధ్యాపకులు అబ్బూరి అల్లూరయ్యను సత్కరించారు. అలాగే అల్లూరయ్య మిత్రులు, డిగ్రీ క్లాస్మేట్ మిత్రులు అల్లం రంగస్వామి, ఆర్వాల్ల్, పిక్కిలి రంగయ్య తదితర తోటి మిత్రులు అభినందించారు.

అవార్డు అందుకుంటున్న అల్లూరయ్య

వరిగడ్డి వాములు దగ్ధం

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని లంకోజనపల్లి గ్రామంలో రెండు వరిగడ్డి వాములు దగ్ధమై రూ.60 వేల నష్టం వాటిల్లింది. మేరువ వెంకటరెడ్డి మూడు ఎకరాల్లో మూడు ట్రక్కులు రూ.30 వేలు, పాతకోట పద్మకు చెందిన మూడు ఎకరాల్లో రూ.30 వేలు వేర్వేరుగా దగ్ధం కాగా రూ.60 వేల నష్టం వాటిల్లింది. అదే విధంగా తాళ్లూరు మండలం లక్కవరం గ్రామంలో కూడా దండే రామారావుకు చెందిన వరిగడ్డి నాలుగు ఎకరాలు దగ్ధం కాగా రూ.40 వేల నష్టం వాటిల్లింది. దర్శి నుంచి ఫైరింజన్ వెళ్లి మంటలను ఆర్పివేసింది. ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని బాధితులు కోరారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ నేత సుబ్బారావు మృతి

ప్రజాశక్తి - బాపట్ల

యుటిఎఫ్ సీనియర్ నాయకులు, మండలంలోని నరసాయపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు పి సుబ్బారావు(83) శనివారం మృతి చెందారు. యుటిఎఫ్‌లో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందిన సుబ్బారావు బాపట్ల సమితి, మండల స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ పక్షాన నిలబడి ప్రధాన భూమిక వహించారని, ఆయన మరణం యుటిఎఫ్‌కు తీరని లోటని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, కొంగర కోటేశ్వరరావు, పి ఉమామహేశ్వరరావు తదితర నాయకులు సంతాపం ప్రకటించారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రాజ్ కుమార్

ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి - చీరాల

సీజనల్ వ్యాధులతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి రాజ్ కుమార్ అన్నారు. లత హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలంలోని మంకెనవారిపాలెంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ జి రాజ్ కుమార్, డాక్టర్ బి తులసి రామ్ వైద్య పరీక్షలు చేశారు. ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా వెంటనే వైద్యులను సంప్రదించి వైద్యం సహాయం పొందాలని సూచించారు. శరీర వ్యాయామంతో పాటు మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని కోరారు. తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండొచ్చని అన్నారు. ప్రస్తుతం జ్వరాలు అధికంగా ఉన్నాయని అన్నారు. వైద్య శిబిరంలో 160మందికిపైగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న దేవతోటి సుందరరావు

ఎంపీ టిక్కెట్ స్థానికులకే ఇవ్వాలి

ప్రజాశక్తి - పర్చూరు

టిడిపిలో డిమాండ్ల పర్వం మొదలైంది. బాపట్ల ఎంపీ సీటు స్థానికులకే కేటాయించాలని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి సుందరరావు డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికులైతే సమస్యలపై వెంటనే స్పందిస్తారని వివరించారు. అప్రకటిత టిడిపి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి దక్కుమళ్ళ ప్రసాదరావు నియోజకవర్గంలో తనదైన శైలిలో పనిచేస్తున్నారని అన్నారు. ఇటీవల బాపట్లలో పరిచయ వేదిక కూడ ఏర్పాటు చేశారని తెలిపారు. ఆరు నియోజకవర్గాల్లోని నాయకులందరిని పరిచయం చేసుకున్నారని అన్నారు. స్థానికులకు ఇవ్వడం ద్వారా ప్రజలకు చేరువ కావచ్చని అన్నారు.

భవిష్యత్తు కోసం కలిసి పోరాడుదాం

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను చిలకలూరిపేటలోని తన స్వగృహం నందు బల్లికురవ మండల జనసేన నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సారధ్యంలో రూపొందించిన 11అంశాల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్దామని, టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని, వైసిపి అవినీతిని, ప్రజలకు చేసిన మోసాలను ఎండగడదామని తెలిపారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని, ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనపై రోజు రోజుకూ ప్రజల్లో పెరుగుతున్న అసహనాన్ని గుర్తిస్తూ కార్యక్రమాలు రూపొందించుకొని ముందుకు వెళ్దామని సూచించారు. ప్రజల కష్టనష్టాల్లో తోడుగా నిలిచి, అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవస్థలను ఉపయోగించుకొని వైసిపి చేస్తున్న దాష్టీకాలను ఉమ్మడిగా ఎదుర్కొంటేనే బలమైన

ఎమ్మెల్యే గొట్టిపాటి రవితో జనసేన నాయకులు

సమాధానం చెప్పగలమని అన్నారు. సున్నితమైన అంశాల్లో రెండు పార్టీల మధ్య వివాదాలు సృష్టించడానికి వైసిపి సిద్ధంగా ఉందని అన్నారు. సోషల్ మీడియాను వాడుకొని లేనిపోని అపోహలు రేపేలా వైసిపి చూస్తోందని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వివాదాస్పద అంశాలపై పూర్తిస్థాయి విచారణ తర్వాత, పార్టీల అధినాయకత్వం సూచనల మేరకు మాత్రమే స్పందించాలని సూచించారు. కార్యక్రమంలో కూలి బాలకృష్ణ, మురగొండి పూర్ణ, కొండ, ఏలూరి రాజు, గణప మురళి, వల్లంశెట్టి శ్రీను, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఎంపిడిఒ నేతాజీకి ఘన సత్కారం

ప్రజాశక్తి - వేటపాలెం

ఎంపిడిఒ కొళ్ళిగిడ్డ నేతాజీ సేవలు తోటి ఉద్యోగులకు ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సమావేశ హాలులో ఎంపిడిఒ కె నేతాజీని శనివారం ఘనంగా సత్కరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన గుంటూరు జిల్లాకు వెళ్తున్నారు. సహచర ఉద్యోగుల మన్ననలు పొందారని చెప్పారు. తన హోదాను పక్కనపెట్టి సాధారణ మనిషి వలె వ్యవహరించే ఆయన తీరు అందరినీ ఆకట్టుకుంటుందని అన్నారు. 2017లో వేటపాలెం ఎంపిడిఒగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇంతవరకు తనకు ఎలాంటి సమస్య ఎదురవ్వకుండా పనిచేశానని నేతాజీ అన్నారు. ఇటీవల జరిగిన రామన్నపేట ఉప ఎన్నికల్లో మాత్రం కొద్దిపాటి ఆందోళనకు గురైనట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి బాలిగ సురేంద్ర సహకారంతో ఆ సమస్యను పూర్తిస్థాయిలో అధిగమించినట్లు చెప్పారు. తనకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ డిఈ స్వర్ణ

నేతాజీని సత్కరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

శేషయ్య, సూపరింటెంట్ ఎంఐఎస్ శర్మ, యుడిసి జయరాజ్, పంచాయితీ కార్యదర్శులు రాజశేఖరరెడ్డి, శివలీల, పూర్ణకుమారి, శారదా, బి రమేష్ బాబు, శ్రీనివాసరావు, బాలిగ సురేంద్ర శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఈ రామ్ కుమార్, ఎంఇఒ ఎంవి సుబ్బయ్య, వైసిపి మండల అధ్యక్షుడు బొడ్డుసుబ్బారావు, కొండూరు ఆనందరాజు, జూనియర్ అసిస్టెంట్ నాన్సీ సౌజన్య, దేశాయిపేట పంచాయత గుమస్తా కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్ పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుడిగా ధనరాజు

ప్రజాశక్తి - బాపట్ల

వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్లో శనివారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా అద్దంకి వ్యవసాయ సహాయ సంచాలకులు కె ధనరాజు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సంతమాగులూరు ఎఒ ఆర్ లావణ్య, కార్యదర్శి అద్దంకి ఎఒ వెంకటకృష్ణ, కోశాధికారిగా అమృతలూరు ఎఒ లోకేశ్వరి, సంయుక్త కార్యదర్శి జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఎఒ ఆర్ విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్ సత్తార్, ఇంచార్జ్ ఎడిఎ విజయనిర్మల సమక్షంలో నిర్వహించిన నూతన కార్యవర్గం ఎంపికలో

జిల్లా వ్యవసాయ అధికారుల నూతన కార్యవర్గం

రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షులు బాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి మురళీ కిషోర్, ప్రేమ సాగర్ పాల్గొన్నారు.

అతి తక్కువ ధరకే ఇంటర్నెట్

ఏపీ ఫైబర్ నెట్ జిల్లా మేనేజరు జ్యోతి

ప్రజాశక్తి - పర్చూరు

అతి తక్కువ ధరకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తుందని ఏపీ ఫైబర్ నెట్ జిల్లా మేనేజర్ జ్యోతి తెలిపారు. స్థానిక రోటరీ భవన్లో శనివారం జరిగిన కేబుల్ ఆపరేటర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఫైబర్ నెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన సేవలను అందిస్తోందని తెలిపారు. నెలకు రూ. 190 నుండి రూ.250వరకు వివిధ రకాల ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆరు నెలల ప్యాకేజీ తీసుకున్న వారికి ఒక నెల, 12నెలల ప్యాకేజీ తీసుకున్న వారికి రెండు నెలలు ఉచిత ఆఫర్ ఉందని తెలిపారు. ఈ అవకాశాల గురించి గ్రామస్తులకు తెలపాలని కేబుల్ ఆపరేటర్లను కోరారు. రానున్న కాలంలో ప్రతి ఇంటికి ఇంటర్ నెట్ తప్పనిసరి

మాట్లాడుతున్న ఎపి ఫైబర్ మేనేజరు జ్యోతి

అవుతుందని తెలిపారు. దీని కోసం ప్రతి సచివాలయంలో ఓఎల్టి మీటర్లను కూడ సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫైబర్ నెట్ మార్కెటింగ్ మేనేజర్లు చిట్టి శివారెడ్డి, ఎన్ పుల్లి, చీరాల డివిజన్ మేనేజర్ పి కృష్ణమూర్తి, కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

చిరంజీవి చిత్ర పటానికి పాలాభి షేకం

చిరంజీవికి పద్మ విభూషణ పట్ల హర్షం

ప్రజాశక్తి - పర్చూరు

సినీ నటుడు మెగా స్టార్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల్లో పద్మ విభూషణ పురస్కారం వరించడపట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో పద్మభూషణ్, ఉత్తమ నటుడుగా నంది అవార్డులను సొంతం చేసుకున్న నేపథ్యంలో ప్రస్తుతం పద్మ విభూషణుడిగా అవార్డ అందుకోవడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక బొమ్మల సెంటర్లో ఆయన చిత్ర పటానికి పాలతో అభిషేకం చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో కోట హరిప్రసాద్, కటారి సురేంద్ర, తులసి శ్రీను, కోట శ్రీనివాస్, మాదవ, టి భువనేశ్వరరావు, కె సందీప్, టి మణి, జి రమేష్, ఆర్ ఆంజనేయులు, నటరాజ్ శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, ఓ నరసింహం, యశ్వంత్, ఆర్ రవి కుమార్, కాసా అశోక్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

పసుపు రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గుంటూరు జిల్లా దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పసుపు పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న చేపట్టిన రైతు సదస్సును విజయవంతం చేయాలని పసుపు రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు కోరారు. మండలంలోని పెసర్లంక, పెదలంక, చింతమోటు, పెదపులివారు, కొల్లూరు మండలం కిష్కిందపాలెం గ్రామాల్లో శనివారం ప్రచారం చేశారు. పెసర్లంక గ్రామంలో రేపల్లె మాజీ ఎంఎల్ఎ ముమ్మనేని వెంకటసుబ్బయ్య చేతుల మీదగా కరపత్రాలు ఆవిష్కరించారు. శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో రైతులు 1.15లక్షల బస్తాలు నిల్వ చేసుకున్నారని తెలిపారు. దాదాపు రూ.80కోట్లకుపైగా రైతులు నష్ట పోయారని అన్నారు. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పసుపు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతు లంతా కోల్డ్ స్టోరేజీలో నిలవ చేసుకున్నారని, ప్రస్తుతం క్వింటా రూ.10వేలకు చేరడంతో అమ్ముకుందామని అనుకుంటున్న తరుణంలో అగ్నిప్రమాదం జరిగి పసుపు కాలిపోయి తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. నష్టం పోయిన రైతుల్లో ఎక్కువ మంది భట్టిప్రోలు, కొల్లూరు మండలాల రైతులే ఉండటం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం తక్షణ స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగే సదస్సుకు రైతులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జమలయ్య, గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారావు, దేవాదాయ, ధర్మాదాయ భూముల కౌలు రైతు సంఘం రేపల్లె నాయకులు గొట్టుముక్కల బాలాజీ పాల్గొన్నారు.

సిసి కెమెరాల ఏర్పాటుకు సహకారం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని దుద్దుకూరు ఈసిఐ చర్చి ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ డాక్టర్ చిగురుపాటి రవీంద్రబాబు, డాక్టర్ శిరీష దంపతులు రు.20వేలు బహుకరించారు. చిగురుపాటి మోహన్‌రావు చేతుల మీదుగా మత పెద్దలు కొమ్మూరి అంజయ్య, ఉసురుపాటి హనుమయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

నగదు అందిస్తున్న మోహన్‌రావు

బీసీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

'జయహో బీసీ' సభలో వక్తలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

బీసీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. శనివారం పెద్దదోర్నాలలోని శివసదన్‌లో టిడిపి ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నూకసాని బాలాజీ మాట్లాడుతూ బీసీల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్‌రెడ్డి బీసీలను అభివృద్ధి చేయకుండా వెన్నుపోటు పొడిచాడని ఆరోపించారు. చంద్రబాబు నాయుడును అధికారంలోకి తెచ్చుకుంటే మహిళలకు చేయూతనివ్వడంతో పాటు రైతాంగానికి, నిరుద్యోగులకు బాసటగా నిలుస్తారని చెప్పారు. బాబు ష్యూరిటీతోనే రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని తెలిపారు. పేరుకు బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క పైసా కూడా నిధులు విదించని ప్రభుత్వం ఉందంటే అది కేవలం జగన్‌రెడ్డి ప్రభుత్వమేనని చెప్పారు. ప్రతి ఒక్క వర్గాన్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు.

మాట్లాడుతున్న టిడిపి యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు

టిడిపి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దమ్ముంటే ఎన్నికలలోపు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా రైతాంగానికి సాగునీరు ఇవ్వగలరా అంటూ సవాల్ విసిరారు. పటిష్టంగా చేయాల్సిన పనులను తూతూమంత్రంగా చేసి ప్రాజెక్టును పూర్తి చేశామని ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీసీలచే టిడిపి పుట్టిందన్నారు. ప్రజలు టిడిపిని ఆదరిస్తున్నారని చెప్పారు. గత టిడిపి పాలనలో విదేశీ విద్యలాంటి ఎన్నో పథకాలుంటే వాటన్నంటినీ ఈ ప్రభుత్వం తొలగించిందని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ముందుగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నుంచి శివ సదన్ వరకు డప్పు వాయిద్యాలు, కళాకారుల నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కొండపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నందికనుము బ్రహ్మయ్య, రాష్ట్ర వాల్మీకి సమితి సభ్యులు నల్లబోతుల రమాదేవి, జనసేన మండల అధ్యక్షుడు మురళి, టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు అంబటి వీరారెడ్డి, భట్టు సుధాకర్‌రెడ్డి, పిచ్చయ్య, షేక్ మాబు, సుబ్బారత్నం, గుమ్మా గంగరాజు, దొడ్డా శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

జెవివి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ జవహర్

శాస్త్రీయ దృక్పథంతోనే సమస్యలకు పరిష్కారం: జెవివి

ప్రజాశక్తి-చీమకుర్తి

నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలకు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించినపుడే పరిష్కారం దొరుకుతుందని జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి జవహర్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక జవహర్ నర్సింగ్ హోంలో జరిగిన జెవివి జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలలో, సమాజంలో నెలకొన్న మూఢవిశ్వాలను, చాంధస ధోరణులను అరికట్టేందుకు విద్యావంతులుగా, సైన్స్ కార్యకర్తలుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51లో పేర్కొన్న ప్రకారం ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండేలా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్ మాట్లాడుతూ ఎఐపిఎస్ఎన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యం కోసం సైన్స్, లౌకికవాదం కోసం సైన్స్ నినాదాలలో శాస్త్రీయ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జెవివి జిల్లా ఉపాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జెవివి, యుటిఎఫ్ నాయకులు చలువాది రమేష్, ఎస్‌కె శిలార్, ఎస్‌కె అక్బర్, మన్నం సుబ్బారావు, పి దేవదాసు, బి ఆంజనేయులు, వీరారెడ్డి, ఎం వెంకటరావు, నాగేశ్వరరావు, చాట్ల శ్రీను, పీరుసాహెబ్, సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు, ఎం ప్రసాదు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి సురేష్

ఆదర్శప్రాయులు సిల్వన్ రాజు: మంత్రి సురేష్

ప్రజాశక్తి-సింగరాయకొండ

ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్)గా ఉద్యోగోన్నతి పొందిన ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ కురుగుంట్ల సిల్వన్‌రాజు ఆదర్శప్రాయులని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం రాత్రి టంగుటూరులో మసీద్ సెంటర్లో సిల్వన్ రాజుకు జరిగిన పౌర సన్మాన కార్యక్రమంలో మంత్రి సురేష్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ నుంచి అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి పొందటం అభినందనీయమన్నారు. సిల్వన్ రాజు సమాజ సేవలోనూ స్ఫూర్తిదాయకంగా నిలిచారని చెప్పారు. మూడు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు గత 20 సంవత్సరాల నుంచి ఉచితంగా పుస్తకాలు అందజేస్తున్నారని చెప్పారు. పేదల కోసం ఆశాలత ఫౌండేషన్ స్థాపించి వారికి అవసరమైన దుస్తులు, నిత్యావసర వస్తువులు అందజేస్తున్నారని చెప్పారు. సిల్వన్ రాజు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ.. మరెన్నో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఐఆర్ఎస్ హోదా పొందిన కె సిల్వన్ రాజు – స్నేహలత దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బోట్ల రామారావు, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ రమేష్ బాబు, పుట్టా వెంకటరావు, క్రీడ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ జోబ్, సిల్వన్ రాజు కుమారుడు డాక్టర్ సువర్ణరాజు, కుమార్తె డాక్టర్ మౌనిక, ఒంగోలు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, పౌర సన్మాన కమిటీ సభ్యులు మురళి, కె జానుబాబు, టి డేవిడ్ రాజు, కె ఆనందరావు, జి రాజేష్, పి ఆశీర్వాదం, జి సుగుణకర్, షేక్ అలెగ్జాండర్, టి అశోక్, పి.ఈటి కె బాలకోటయ్య, నాగభూషణం పాల్గొన్నారు.

టిడిపి గెలుపు కోసం పాటు పడండి: ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఉగ్ర క్యాంపు కార్యాలయంలో బెంగుళూరు టిడిపి ఫోరమ్ బృందం ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు కనిగిరి ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, తిరిగి ప్రజలు ఆశీర్వదిస్తే కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఉగ్ర తెలిపారు. ముఖ్యంగా వలసల నివారణ కోసం నాడు నిమ్జ్ ప్రాజెక్టును తీసుకొచ్చిన విషయం గుర్తు చేస్తూ తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే నిమ్జ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే 5 గ్యారెంటీలు పూర్తి చేస్తానని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో బెంగుళూరు టిడిపి ఫోరమ్ చేపట్టిన కార్యక్రమంలో భాగస్వామిని చేయడంతో పాటు కార్యక్రమం విజయవంతం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఉగ్రనరసింహారెడ్డిని సన్మానించి పార్టీ జ్ఞాపికను అందజేశారు.

ఉగ్ర గెలుపునకు కృషి చేయాలి

ప్రజాశక్తి-పామూరు

కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యుడుగా పోటీ చేస్తున్న ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం శేషమహల్ థియేటర్లో గ్రామ కమిటీ సమావేశం అడుసుమల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి కాలం చెల్లిందని అన్నారు. ప్రజలు టిడిపి వైపు ఉన్నారని, ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికీ వెళ్లి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు వేలూరు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు సుబ్బు, ఆర్‌వి రామయ్య, కనిగిరి తాలూకా తెలుగు యువత అధ్యక్షులు తడిగిమల్ల సుబ్బారావు, ఎల్ఎన్ పురం ఎంపిటిసి బొల్లా నరసింహారావు, షేక్ రహంతుల్లా, ఎం రమణయ్య, వీరబాబు, గుంటిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భవానికి షర్మిల అభినందన

ప్రజాశక్తి-కనిగిరి

ఒంగోలులోని విష్ణుప్రియ కన్వెన్షన్ హాల్లో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తల సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కదిరి భవాని హాజరై పిసిసి అధ్యక్షురాలు షర్మిలను సత్కరించారు. కదిరి భవానిని షర్మిల అభినందించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

పిసిసి సభ్యుడు హాజరు

కనిగిరి నియోజకవర్గం నుంచి పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనతోపాటు సమన్వయ కమిటీ సభ్యులు ఈదర వెంకటరెడ్డి, షేక్ హుల్లోజీ మస్తాన్, షేక్ మహబూబ్ బాషా, సంగటి మల్లికార్జునరెడ్డి, హనుమంతునిపాడు మండల అధ్యక్షులు బాలసాని కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద మొత్తంలో హాజరయ్యారు.

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి-సిఎస్ పురం

విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి వారికి తన సొంత నిధులతో సైకిళ్లను దాతలు అందజేయడం అభినందనీయమని పెదరాజుపాలెం సర్పంచ్ పందిళ్లనాగమణి ఎల్లయ్య తెలిపారు. పెదరాజుపాలెం హైస్కూల్‌కు చదువు నిమిత్తం పొరుగు గ్రామాల నుంచి కాలినడకన వస్తున్న విద్యార్థుల అవస్థలను గమనించిన ఆ పాఠశాల పూర్వ విద్యార్థి కీర్తిశేషులు పచ్చవ లక్ష్మయ్య కుమారుడు యూఎస్ ఎన్ఆర్ఐ పచ్చవ వెంగయ్యచౌదరి తన సొంత నిధులతో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు సైకిళ్లను అందించిన దాతకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఎస్ఎంసి ఛైర్మన్ నాగరాజు, పాఠశాల సిబ్బంది, గ్రామపెద్దలు భూమయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-సిఎస్ పురం: మండలంలోని వి బయలు గ్రామానికి చెందిన 8 ఎస్సీ కుటుంబాలు కనిగిరి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో కనిగిరిలోని అమరావతి టిడిపి కార్యాలయంలో పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన పూసలపాటి మధు, ఎలీశయ్య, యోబు, మరియదాసు, ఏబేలు, మోషే, బాలయేసు, రాజేష్ తదితరులను టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య, నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, దొర తిరుపతయ్య, సారె వెంకటసుబ్బయ్య, గుమ్మోజి సుబ్రహ్మణ్యం, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-గిద్దలూరు

తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని ఆరు మండలాల్లోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులకు, అన్ని మండల కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులలో రాష్ట్ర టిడిపి ట్రైనర్ పాల్గొని బాబు ష్యూరిటీ నమోదు, మన టిడిపి, టెలిగ్రామ్, పలు సాంకేతిక అంశాలపై టిడిపి శ్రేణులకు శిక్షణను అందించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్న ట్రైనర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మాట నిలుపుకున్న సిఎం జగన్: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొదుపు సంఘాల రుణాలు రద్దు చేసి మాట నిలుపుకున్నా రని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రుణాల మాఫీ నాలుగు విడతల్లో జరుగుతుందని చెప్పారని, అధికారంలోకి వచ్చాక అదే చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, మున్సిపల్ కో ఆప్షన్‌సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, కౌన్సిలర్లు టి రంగలక్ష్మి, దారివేముల హర్షిత బాబి, దొడ్డా భాగ్యలక్ష్మి, డిఎల్‌డిఒ బివిఎన్ సాయికుమార్, వైసిపి నాయకులు ఎం ఉత్తమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న నాగ చంద్రబాబు

నాగచంద్రబాబుకు అభినందనలు

పజాశక్తి-నాగులుప్పలపాడు: మండల పరిధిలోని అమ్మనబ్రోలు-1 సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వీసా నాగచంద్రబాబు ఉత్తమ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. ఒంగోలులో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా నాగచంద్రబాబు ఉత్తమ అవార్డును అందుకున్నారు. నాగ చంద్రబాబుకు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

డాక్టర్ నాగుబడి సుబ్బారావుకు రోటరీ సత్కారం

సేవా పురస్కారాలు

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక భవనం వీరారెడ్డి రోటరీ భవనంలో వివిధ వృత్తుల్లో మెరుగైన సేవలు అందిస్తున్న విశిష్ట వ్యక్తులను గుర్తించి రోటరీ ఆధ్వర్యంలో సన్మానించారు. బధిరుల పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ నాగుబడి సుబ్బారావు, రెవిన్యూ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్ కటారి రమేష్ నాయుడు, కెనరా బ్యాంక్ మేనేజర్ మద్దెల చెన్నకేశవులు, పర్చూరు పోస్ట్ ఆఫీస్ పోస్ట్మాస్టర్ కోడూరి వీర బ్రహ్మాచారి, పర్చూరు పంచాయతీ నీటి పంపిణీ టెక్నీషియన్ కొర్లగుంట మహేంద్ర, నూతలపాడు ఆశ వర్కర్ మందాటి రాధాను సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీ ఒకేషనల్ అవార్డ్స్ డైరెక్టర్ రావి సత్యనారాయణ సన్మాన గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడారు. మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ సేవలు మరింత విస్తృత పరుస్తామని తెలిపారు. రోటరీ పూర్వ గవర్నర్ అన్నే రత్న ప్రభాకర్, లంకా రఘు రామిరెడ్డి, క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి పాల్గొన్నారు.

గొట్టిపాటి చెంతకు దామా

ప్రజాశక్తి - అద్దంకి

గొట్టిపాటిని కలిసిన దామా

రాజకీయ పునరీకరణల జోరు పెరిగింది. ఎన్నికలు దగ్గర పడేకొద్దీ వేగం మరింత పుంజుకుంటుంది. ఇటీవల సంతమాగులూరు మండలంలో అధికార వైసీపీకి చెందిన రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన్న వెంకటరెడ్డి నాయకత్వంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్‌ను కలిసి సంఘీభావం ప్రకటించారు. అదే వరుసలో అద్దంకి పట్టణానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు దామా హనుమంతరావు శనివారం గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి సంఘీభావం ప్రకటించారు. కండువలు కప్పుకోవటం ముఖ్యం కాదని రాష్ట్ర అభివృద్ధి కోసం, యువత భవిష్యత్తు కోసం ఐక్యంగా పనిచేసి వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించటంతో పాటు అత్యధిక మెజార్టీతో టిడిపి, జనసేనను అధికారంలో తీసుకురావటమే అందరి లక్ష్యంగా ఉండాలని కోరారు. మండల, గ్రామ స్థాయి నాయకులు రవికుమార్‌ను వ్యక్తిగతంగా కలిసి సంఘీభావం ప్రకటిస్తున్నారు.

లక్ష్మయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలో వైదన గ్రామ మాజీ సర్పంచ్ మేడ వెంకటేశ్వర్లు బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందగా ఆయన మృత దేహానికి ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొమ్మినేని వీరయ్య, కీర్తిపాటి మస్తాన్, ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, నక్కబొక్కలపాడు బొల్లా సుందరరావు దశదిన కార్యక్రమానికి హాజరై సుందరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. టిడిపి నాయకులు గొట్టిపాటి లక్ష్మయ్య భార్య అనురాధ గుండె పోటుతో మృతి చెందగా ఈరోజు ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొమ్మినేని వారిపాలెంలో వెల్లల చెరువు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతుండగా గొట్టిపాటి పరామర్శించారు.

చెట్ల నీడనే విధులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చెట్లకింద రికార్డులు రాసుకుంటున్న విఆర్‌ఒలు

టిడిపి స్థాపించి అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలోనే ఆనాటి ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ అప్పటికే ఉన్న తహశీల్దారు వ్యవస్థను రద్దుచేసి మండలాలను ఏర్పాటు చేశారు. దీంతో మండల స్థాయిలో కార్యాలయాలు ఏర్పాటు చేసుకొనేందుకుగాను ఆనాటి దాతలు మద్దుల కుబేరుడు, వారి సోదరులు కలసి సుమారు 30గుంటలకుపైగా స్థలాన్ని ఉచితంగా దానం చేశారు. ఆ స్థలంలో అప్పట్లో తహశీల్దారు కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయంను నిర్మించారు. ఆ సమయంలో మండల రెవెన్యూ అధికారి కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్ గాను, ఎంపీడీఒ కార్యాలయం సింగల్ ఫ్లోర్‌తో నిర్మాణం చేశారు. మండల పరిషత్ కార్యాలయానికి ప్రభుత్వం నుండి ఏదో రూపంలో నిధులు మంజూరు అవుతుండటంతో ఆ కార్యాలయం నూతన హంగులతో నిర్మాణం పూర్తి చేసుకుని కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. కానీ ప్రభుత్వానికి ఆదాయం అందించే రెవెన్యూ కార్యాలయం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఈ కార్యాలయంలో ఒక గది తహశీల్దారు కార్యాలయం, మరొక గది రికార్డులకు, ఒక గది కంప్యూటర్‌కు, ఒక గది సర్వేయర్ రికార్డులతో కలిసి పనిచేస్తూ ఉంటుంది. కానీ మండలంలో ఉన్న 11రెవెన్యూ గ్రామాల పరిధిలో పనిచేసే విఆర్వోల కార్యకలాపాలకు మాత్రం ఇబ్బందికరంగా మారింది. వీఆర్వోలకు ప్రత్యేకంగా ఎలాంటి గది లేకపోవడంతో ఉన్న గదుల్లోనే సర్వే రూంలో గాని, హాల్లో గాని కార్యకలపాలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థతో పాటు విలేజ్ సర్వేలను కూడా కేటాయించడంతో గదులు చాలక వారి పనులకు కార్యాలయ భవనంపైకి వెళ్లి ప్రక్కనే ఉన్న చెట్ల నీడతో కాలక్షేపం చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. భవన నిర్మాణ సమయంలో దీనిపై గదులు నిర్మించాలనే దృక్పథంతో సిమెంటు పిల్లలను కూడా పోసి వదిలేశారు. ఈ పిల్లర్లపై స్లాబు వేసి గదులు నిర్మాణం చేపడితే ప్రస్తుతం పెరిగిన సిబ్బందికి అనుగుణంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

సిబ్బంది భోజనాలు కూడా చెట్లనీడనే

కార్యాలయ సిబ్బందితోపాటు ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న విఆర్వోలు కూడా మధ్యాహ్న భోజన సమయానికి మండల కార్యాలయానికి చేరుకుంటూ ఉంటారు. వీరంతా భోజనం చేయటానికి ఉన్న కార్యాలయంలో గదులు చాలక భవనంపైకి వెళ్లి చెట్ల నీడనే భోజనం చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. ఈ కార్యాలయం నుండి ప్రభుత్వానికి నీటి తీరువా వసూళ్లు, ఇతర మార్గాల ద్వారా ఆదాయం సమకూరుతుంది. కానీ లభించే ఆదాయంలో కార్యాలయ అభివృద్ధికి వినియోగించుకునే వెసులుబాటు లేదు. కనీసం ప్రజాప్రతినిధులైన, లేదా ఉన్నత అధికారులైన స్పందించి కార్యాలయంపై ఉన్న పిల్లర్లకు స్లాబ్ గాని, రేకులతోనైనా గదులు సిద్ధం చేస్తే సిబ్బంది భోజన వసతికి, రికార్డుల నమోదు చేసుకోవటానికి వెసులుబాటు కలుగుతుందని కోరుతున్నారు.

భట్టిప్రోలు మండల తాసిల్దార్ కార్యాలయం

బీసీల అభ్యున్నతే లక్ష్యం : టిడిపి

సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆనందబాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు తీసుకు వెళ్లేందుకే ఆనాడు ఎన్‌టిఆర్ టిడిపిని స్థాపించారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. టిడిపి జయహో బీసీ ర్యాలీని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ టిడిపికి బీసీలే పట్టుకొమ్మలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు బీసీలను అణగదొక్కటాన్ని గుర్తించిన ఎన్టీఆర్ బిసిల అభ్యున్నతికి పార్టీని స్థాపించి ఎన్నో పథకాలు అమలు చేశారని అన్నారు. బీసీలను రాజకీయంగా చైతన్య వంతులను చేశారని అన్నారు. ప్రస్తుత వైసిపి పాలనలో బీసీలకు ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకుండా జగన్మోహన్ రెడ్డి విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అందించాలనే దృక్పథంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల మేరకు బీసీలంతా ఐక్యంగా ఉండి వైసీపీ దుష్ట పాలనను తరిమికొట్టాలని కోరారు. జయహో బీసీ రెండు రోజులపాటు నియోజకవర్గంలో కొనసాగుతుందని అన్నారు. ముందుగా భట్టిప్రోలులో ప్రారంభమై పెద్దపులివర్రు, వెల్లటూరు, దోనేపూడి, కొల్లూరు నుండి వేమూరు ఎన్టీఆర్ పుర వేదిక వరకు కొనసాగింది. రెండవ రోజైన ఆదివారం పుర వేదిక నుండి జంపని, పోతుమర్రు, మూల్పూరు, అమర్తలూరు మీదుగా చుండూరు వరకు కొనసాగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల బీసీ నాయకులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులిమి డోలా శివకుమార్, నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, బట్టు మల్లికార్జునరావు, రాయన్న ప్రసాద్, మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాద్, వామనపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురుచేరిక

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపిలోకి వైసిపి నాయకుల చేరికల పరంపర కొనసాగుతోంది. టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో మండలంలోని పడమర బాపట్ల, సుబ్బారెడ్డి పాలెం రెడ్డి సామజిక వర్గానికి చెందిన సుమారు 42మంది వైసీపీ కార్యకర్తలు టిడిపి మండల మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనతో విసుగు చెందుతున్న ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలని ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. పార్టీలో ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి కార్యకర్తలతో నరేంద్ర వర్మ

మాట్లాడుతున్న వెంకట శివన్నారాయణ

ఏమాత్రం అభివృద్ధి చేయలేదు

ప్రజాశక్తి - బాపట్ల

శాసనసభ్యులు కోన రఘుపతి నియోజకవర్గ అభివృద్ధిని వదిలేసి తన వ్యాపారాలను అభివృద్ధి చేసుకున్నారని జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ ఆరోపించారు. స్థానిక జనసేన కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలకు తేడా తెలుసాని ప్రశ్నించారు. నాలుగు రోడ్లు వేసి అభివృద్ధి చేశానంటే సరిపోతుందాని అన్నారు. చిన్నపాటి వర్షానికి వేసిన రోడ్లపై నీళ్లు నిలబడిన దుస్థితి కనిపిస్తోందని అన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డు, తహశీల్దారు కార్యాలయం, ఫైర్ స్టేషన్ రోడ్డును నాసిరకంగా నిర్మించారని అన్నారు. ప్రారంభించి నెలలు గడవకముందే రోడ్డు దెబ్బతిని పోయిందన్నారు. ఎంతో అభివృద్ధి చేశారని చెప్పుకుంటున్న ఎంఎల్ఎ ఈ రోడ్డుని ఒకసారి పరిశీలించాలని అన్నారు. అభివృద్ధి అంటే నాలుగు రోడ్లే కాదని, ఆర్థిక, వ్యాపార, ఉద్యోగ, పారిశ్రామిక రంగాలు అభివృద్ధి చెందితేనే ప్రజలకు నిజమైన అభివృద్ధి అన్నారు. వైసీపీ పాలనలో ఒక్క పరిశ్రమ స్థాపనకు కృషి జరగలేదన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ, గొట్టిపాటి శ్రీకృష్ణ, ఆరమళ్ళ సుజిత్, షేక్ కరిముల్లా, సయ్యద్ సలీం, చామర్తి కిషోర్, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్ నుంచి అవార్డు తీసుకుంటున్న ఏఓ మీరయ్య

అధికారులకు ఉత్తమ అవార్డులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రజలకు ఉత్తమ సేవలందించిన అధికారులకు గణతంత్ర దినోత్సవం రోజు ప్రతిఏటా పురస్కారాలు అందించి ప్రోత్సహిస్తుంది. మండల వ్యవసాయ అధికారి గొల్లపోతు మీరయ్య, కలెక్టరేట్‌లో సిసిగా పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దారు గాజులవర్తి నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ ఎస్ నాగరాజుకు కలెక్టర్ పి రంజిత్‌బాష, ఎస్పీ వకుల్‌జిందాల్ చేతుల మీదగా అవార్డు అందుకున్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని టౌన్ హాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వేగేశన ఫౌండేషన్ చైర్మన్ నరేంద్ర వర్మ విలేకరులకు శనివారం తెలిపారు. వేగేశన ఫౌండేషన్, బాపట్ల శంకర కంటి ఆసుపత్రి, ఉమ్మడి గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని అన్నారు. కంటి సమస్యలను ప్రతి ఒక్కరు వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకునే అవసరమైన వైద్య సహాయం పొందాలని కోరారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మద్యం బాటిళ్ల ధ్వంసం

గ్రామాల్లో అక్రమంగా లిక్కర్ అమ్మేవారిపై నిఘా పెట్టి కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల డిఎస్పి వెంకటేశులు తెలిపారు. మండలంలో 2017నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్న రూ.90వేల విలువైన 1645 అక్రమ మద్యం సీసాలను పత్తేపురం రోడ్డులో గల పాత పోలీస్ స్టేషన్ వద్ద సిఐ కె నరసింహారావు, ఎస్ఐ శివకుమార్, బల్లికురవ ఎస్ఐ ఉన్నం వేమన ఆధ్వర్యంలో రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. కార్యక్రమంలో ఎఎస్ఐ చింత హనుమంతరావు పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సిపై ప్రభుత్వం ప్రకటన చేయాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెంఫ్.బాబు

- విజయవాడ ధర్నా చౌక్ వద్ద 36 గంటల నిరసన దీక్షలు
- పాల్గొన్న ప్రకాశం జిల్లా నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని విజయవాడలో ధర్నా చౌక్ దగ్గర చేపట్టిన 36 గంటల దీక్షలు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ దీక్షల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇండ్ల వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న తోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రకాశం జిల్లా కార్యదర్శి కెఫ్ బాబు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా డిఎస్‌సి ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో 1.88 లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట కేవలం 1.69లక్షలు మాత్రమే ఉన్నారని అన్నారు. దాదాపు 18,520పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ఈ నెలాఖరుకి మరో 5వేలమంది ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయబోతున్నారని అన్నారు. కేంద్రం చెబుతున్న లెక్కలు ప్రకారం 40వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 117జిఓ పేరుతో మరో 10వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని గుర్తు చేశారు. తెలుగు మీడియం తీసివేసి 15వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిన ఘనత జగన్మోహనరెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. జగనన్న ప్రభుత్వంలో 2వేల పాఠశాలలు మూసివేసిందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 9వేలు ఉన్నాయన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఖాళీలు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు డ్రాపౌట్ కావడం, ప్రైవేటు స్కూళ్లలో చేరటం జరుగుతుందన్నారు. దాదాపు రెండేళ్లలో 6లక్షల మంది విద్యార్థులు ఇలా డ్రాపౌట్ అయ్యారని గుర్తుచేశారు. రాష్ట్రంలో దాదాపు 10లక్షల మంది నిరుద్యోగులు డిఎస్‌సి కోసం నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్‌సి ప్రకటించాలని, దీక్షలు అనంతరం ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కెవి పిచ్చయ్య, డిఎస్‌సి అభ్యర్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల సమ్మె

ఎంఆర్‌పిఎస్, కెవిపిఎస్ సంఘీ భావం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు సెర్ప్ ఉద్యోగులు ప్రకాశం జిల్లా జెఏసి ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె 5వ రోజుకి చేరుకుంది. శనివారం జరిగిన సమ్మెలో సుమారు 250మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ధర్నాకు ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్, కెవిపిఎస్ నాయకులు అత్తంటి శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. గత 20ఏళ్ల నుండి సెర్ప్ ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయిస్తూ వారిని బానిసలుగా ప్రతి ప్రభుత్వం చూస్తుందన్నారు. ప్రజలందరూ వీటిని గమనిస్తున్నారని, మహిళలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా

మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకుడు ఆనంద్

చైతన్య వంతులుగా తీర్చిదిద్దడంలో సెర్ప్ ఉద్యోగులు శక్తి వంచన లేకుండా కష్టి చేశారన్నారు. స్వయం సహాయక సంఘాలు మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపి వారి న్యాయమైన డిమాండ్లన్నీ తక్షణమే పరిష్కరించాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు అత్తంటి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయిన తెలంగాణ రాష్ట్రంలో సెర్ప్ ఉద్యోగులకు తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ పే స్కేలను అమలు చేసినప్పుడు మన రాష్ట్రంలో పే స్కేలు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలన్ని సెర్ప్ ఉద్యోగులతో అమలు చేయిస్తూ సచివాలయం ఉద్యోగులు చేస్తున్నట్లుగా సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని సమ్మెలో పలువురు వక్తలు ప్రశ్నించారు. తక్షణం సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమ్మెలో జెఏసి అధ్యక్షులు బి నరేంద్ర కుమార్, వి ఎజ్రా, వి కోటేశ్వరరావు, బి మోహన్ రావు, ఎస్ రామకష్ణ, బి గోపినాథ్, జె నారాయణరావు, పంది డేవిడ్, కత్తి కళ్యాణ్, నరసింహరావు, బి సుబ్బారావు, ఎవి సుబ్బారావు, జి వెంకటేశ్వర్లు, ఎల్ కోటేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాస్‌రావు, పద్మ, రూప్సీ, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

పావురాలు ఎగరవేస్తున్న బలరాం, ఎస్పీ వకుల్ జిందాల్

క్రీడలతో మనోవికాసం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చీరాల

ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మానసిక వికాసం పెరుగుతుందని ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు క్రమశిక్షతో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రోత్సహించటం అభినందనీయమని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ కార్నివాల్ సభకు ఎస్‌పి వకుల్ జిందాల్‌తో కలిసి ఆయన మాట్లాడారు. స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ ఎల్లా ట్రెస్సా, ప్రిన్సిపాల్ జీనా క్లవిర్ విద్యార్థులతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు పయనింపేలా చేస్తూ వారిని ఎన్‌సిసి, స్పోర్ట్స్, అన్ని రంగాల్లో తీర్చి దిద్దుతున్న పాఠశాల యాజమాన్య సేవలు హర్షనీయమని అన్నారు. దేశభక్తిని చాటుతూ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల విన్యాసాలు ఎంతగానో అలరించాయని అన్నారు. తొలుత శాంతికి చిహ్నంగా పావురాలను స్వేచ్ఛగా గాలిలోకి వదులుతూ స్పోర్ట్స్ కార్నివాల్ ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన పాటలు, సాంస్కృతిక నృత్యాలు, స్కిట్లు అలరించాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, డిఇఓ రామారావు, ఎంఇఓ సుబ్రమణ్యం, వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సల్లూరీ అనిల్, కౌన్సిలర్ బత్తుల అనిల్, కంపా అరుణ్, గొట్టిపాటి ఎబినేజరు, జేసీఎస్ పట్టణ ఇంచార్జ్ కోలా శివ, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా పని చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సంక్షేమ పాలల్లో సిఎం జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే ముందున్నారని, అలాంటి వ్యక్తిని మరో మారు గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు కోరారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి వైసిపి మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో అశోక్ బాబు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులు పొందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలని చెప్పారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకం అంది ఉంటుందని అన్నారు. దానిని గుర్తు చేసి జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు అవగాహన కల్పించాలని అన్నారు. తొలుత స్థానిక టీఎం రావు ఉన్నత పాఠశాల్లో ప్రభుత్వం

సమావేశంలో మాట్లాడుతున్న వరికూటి అశోక్ బాబు

అందజేస్తున్న ట్యాబులను 8వ తరగతి విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి డివి లలితకుమారి, జడ్పిటిసి టి ఉదయ భాస్కర్, సర్పంచ్ దారా రవికిరణ్మయి, సూర్యపల్లి పిఎసిఎస్ చైర్పర్సన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, వైసిపి గ్రామ అధ్యక్షులు కుందేటి రమేష్, నాయకులు కె పిచ్చయ్యశాస్త్రి, బాలాజీ, మల్లేశ్వరరావు, చెన్నయ్య పాల్గొన్నారు.

4న జిల్లా స్థాయి పోటీలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ 33వ వార్షికోత్సవం సందర్భంగా రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ ఆవరణలో ఫిబ్రవరి 4న ప్రకాశం, బాపట్ల జిల్లాల స్థాయిలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహిస్తున్నట్లు సెంటర్ అధ్యక్షులు మేడూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు పోటీలు జరుగుతాయని తెలిపారు. 6, 7తరగతులకు మత మూఢ విశ్వాసాల నిర్మూలన, 8, 9, 10తరగతులకు లౌకికవాదం- భారత రాజకీయాలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రజాస్వామ్యం - భారత రాజకీయాలు అంశాలపై వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు 6, 7తరగతులకు సైన్సు - టెక్నాలజీ ఉపయోగాలు, 8, 9, 10తరగతులకు వైజ్ఞానిక దృక్పథం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు భారత రాజ్యాంగం - ప్రజాస్వామ్య విలువలు అంశంపై పోటీలు జరుగుతాయని అన్నారు. వ్యాస రచనకు ఒక గంట, ఉపన్యాసానికి ఐదు నిమిషాలు సమయం ఉంటుందన్నారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ఆయా పాఠశాలల హెచ్ఎంల నుండి సర్టిఫికెట్‌తో రావాలని కోరారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన, ఆసక్తి పెంచేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థి దశనుండే సైన్స్‌పట్ల, మూఢ నమ్మకాలపట్ల అవగాహన కల్పించాల్సి ఉందని అన్నారు. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి జరుగుతున్న నేటి పరిస్థితుల్లో మూఢ నమ్మకాలను కూడా ప్రభుత్వాలే ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. వివరాలకు 98499 35117 నంబర్లో సంప్రదించాలని కోరారు.

రూ.584 కోట్లతో జలజీవన్ పనులు

ప్రజాశక్తి - పర్చూరు

గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జలజీవన్ పథకం పనులు గ్రామ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్ తెలిపారు. ఈ పథకం కింద జిల్లాకు రూ.584కోట్ల విలువైన 1403 పనులు మంజూరైనట్లు తెలిపారు. వీటిలో 970పనులు సంఘాల ద్వారా చేయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో పర్చూరు, అద్దంకి, చీరాల సబ్ డివిజన్ పరిధిలోని ఎఈలు, ఇంజినీరింగ్ హెల్పర్లు, ఇతర సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 2.01లక్షల కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం రూ.50కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలోని 27 నీటి పథకాల నిర్వహణకు సంబంధించి రూ.4కోట్ల బిల్లులు రెండేళ్లుగా చెల్లింపులు జరగలేదని తెలిపారు. వీటిని జిల్లా పరిషత్ చెల్లించాల్సి ఉందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కువ చోట్ల ఫిల్టర్ బ్రెడ్స్ పనిచేయందున శుద్ధి చేయకుండానే సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మండల పరిషత్తు లేదా జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపామన్నారు. సమావేశంలో ఈఈలు వి రమేష్, వేణుగోపాల్, జిల్లా సమన్వయకర్త కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

31న విద్యా గ్రంథావిష్కరణ

ఇంకొల్లు రూరల్ : హేతువాది మాసపత్రిక ఎడిటర్ మేడూరి సత్యనారాయణ రచించిన విద్య అనుభవాలు, భావాలు గ్రంధాన్ని ఈనెల 31న స్థానిక ఎన్ఆర్ అండ్ వివిఎన్ఆర్ బాలికోన్నత పాఠశాల్లో ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంఇఒ పివి రాఘవరావు, ఎ శ్రీనివాసరావు గ్రంధాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సాయంత్రం 4గంటలకు సభ జరుగుతుందని అన్నారు.

పనులు కావడం లేదు..!

మద్దిపాడు: అధికార పార్టీకి చెందిన తమకు ఎలాంటి పనులు కావడం లేదని, కాలనీల్లో సమస్యలు పేరుకు పోతున్నాయని వార్డు సభ్యులు ధ్వజమెత్తారు. మద్దిపాడులో శనివారం గ్రామాభివృద్ధి ప్రణాళికల తయారీపై గ్రామ సభ శనివారం నిర్వహించారు. పంచాయతీ సెక్రెటరీ సమావేశాలకు సంబంధించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని అంతా తన ఇష్ట పూర్వకంగా చేస్తుందని వార్డు సభ్యులు ఆరోపించారు. జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి తమకు ఎలాంటి సంబంధం సమాచారం లేకుండా పనులు ప్రారంభించారని, అదేమని అడిగితే సెక్రటరీ ప్రశ్నిస్తే సక్రమంగా సమాధానం చెప్పడం లేదన్నారు. సెక్రటరీ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ముస్లింల కాలనీలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. వాటర్ ట్యాంక్‌ను క్లీన్ చేయించి తాగునీరు సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచి వెంకటేశ్వర్లు, సెక్రటరీ ఆశాలక్ష్మి, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పశుపోషణపై అవగాహన

ప్రజాశక్తి - సంతమాగులూరు

పశుపోషకులు, పశు పోషణపై అవగాహన కలిగి ఉండి అధిక ఆదాయం పొందాలని పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం హనుమంతరావు కోరారు. మండలంలోని కామేపల్లి గ్రామంలో పశువిజ్ఞాన బడి, పశు పోషణ మీద రైతులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. గేదెలకు గాలికుంటు టీకాలు, గొర్రెల్లో పారుడు రోగం గురించి, పశువుల ఆరోగ్య పత్రాలు, పశు బీమా గురించి, జాతీయ లైవ్ స్టాక్ మిషన్ గురించి అవగాహన కల్పించారు. పశు పోషకులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్స్ ను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె ప్రభాకర్‌రెడ్డి, పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ వెంకటరావు, మురళీకృష్ణ, కోటయ్య పాల్గొన్నారు.

వెంకటస్వామి మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి-పొదిలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వంకాయలపాటి శ్రీనివాసరావు తండ్రి వంకాయలపాటి వెంకటస్వామి (97)హైదరాబాదులో శనివారం మృతి చెందారు. ఆయన మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. వెంకటస్వామి స్వగ్రామం మర్రిపూడి మండలం కెల్లంపల్లి. వెంకటస్వామి గత కొంతకాలంగా అనారోగ్యం, వయోభారంతో బాధపడుతున్నారు. హైదరాబాదులో మనుమరాలి వద్ద ఉంటున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. మృతుడు వెంకటస్వామికి కుమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు వంకాయపాటి శ్రీనివాసరావు సిపిఎంలో వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. వెంకటస్వామి అంత్యక్రియలు స్వగ్రామమైన కెల్లంపల్లిలో ఆదివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వంకాయలపాటి వెంకటస్వామి (ఫైల్)

15న ఒంగోలులో 'సూర్య యజ్ఞం'

కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సూర్య నమస్కారంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్ నమోదులో భాగంగా ఒంగోలు నగరంలో సుమారు 3 వేల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో రథసప్తమి రోజున సూర్య యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టర్ ఛాంబర్‌లో విద్యా శాఖ, పోలీసు, రవాణా శాఖల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించి సూర్య యజ్ఞ కార్యక్రమం ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రథ సప్తమి రోజు ఫిబ్రవరి 15న జిల్లాలోని ఒంగోలు, కొత్తపట్నం, మద్దిపాడు, సంతనూతలపాడు మండలాలకు సంబంధించిన 35 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 3 వేల మంది విద్యార్థులు ఒంగోలు నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో సూర్య నమస్కార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్య నమస్కార కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులు 108 రౌండ్ల సూర్య నమస్కారాలు చేస్తారని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే 4 మండలాలకు చెందిన విద్యార్థుల నమోదు ప్రక్రియను ఫిబ్రవరి 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ డిఇఒను ఆదేశించారు. సూర్య నమస్కారాలు ప్రక్రియ ఆవశ్యకతను, ఉపయోగాలను విద్యార్థులకు, వారి తల్లిదండులకు తెలియచేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎక్కువ మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం న్యాయ నిర్ణేతలుగా ఆయుష్ శాఖ అధికారులను, జాతీయ స్థాయి యోగా ప్రముఖులను ఆహ్వానించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఇఒ సుబ్బారావు, డిటిసి ఆర్.సుశీల, ట్రాఫిక్ డిఎస్‌పి విక్రమ శ్రీనివాస్, ప్రకాశం జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వనజ, పతంజలి శ్రీనివాస్, వివిధ స్కూల్స్, పిఇటిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

అచ్చెమ్మకు మంత్రి నివాళి

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని నేతివారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు పరుచూరి శ్రీను భార్య అచ్చెమ్మ దశదిన కర్మ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని చ్చెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులు పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో వైసిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, సీనియర్ నాయకులు డాకా పిచ్చిరెడ్డి, జరుగుమల్లి జెసిఎస్ కన్వీనర్ రామచంద్రరావు, పరుచూరి సుబ్బయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం శానంపూడి పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్తలు మద్దిసాని కోటేశ్వరరావు, మాదాల శ్రీకాంత్, మేక హరికష్ణ, ఎందేటి హరిబాబు, ఎందేటి వెంకట్రావు శనివారం వైసిపి చేరారు. వైసిపి మండల నాయకుడు మసనం వెంకటరావు ఆధ్వర్యంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమక్షంలో పార్టీలో చేరారు. మంత్రి సురేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకుడు యన్నాబతిన వెంకటేశ్వరరావు, శానంపూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మాదాల శంకర్, బొల్లిగర మురళి, మాదాల వేణు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన 'దండేల'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు 41వ డివిజన్‌కి చెందిన దండేల కృష్ణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల సమక్షంలోకాంగ్రెస్‌పార్టీ చేరాడు. స్థానిక విష్ణుప్రియ ఫంక్షన్ హాలులో శనివారంఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల పాల్గొన్నారు. దండేల కృష్ణకు షర్మిల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చీరలు పంపిణీ చేస్తున్న సలీం బాషా

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

గిరిజన కాలనీల్లో విద్యను ప్రోత్స హించేందుకు వైసిపి మైనార్టీ సెల్ మండల నాయకులు షేక్ సలీం బాషా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా అమ్మ ఒడి పథకానికి అర్హత సాధించిన విద్యార్థుల తల్లులకు శనివారం చీరలు పంపిణీ చేశారు. విద్యార్థులకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. అదేవిధంగా వైఎస్ఆర్ పింఛను పొందుతున్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి తన దాతత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్రిబోయిన రాంబాబు, దాసరి శేషయ్య, పంతగాని వెంకటేశ్వర్లు, కుంచాల ప్రసాద్, చౌటూరి ఝాన్సీ, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని మూలగుంటపాడు గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. ఎంపిడిఒ షేక్ జమీఉల్లా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలిస్ట్ డాక్టర్ డేవిడ్, డాక్టర్ కె.ధీరేందర్ కుమార్, డాక్టర్‌చైతన్య కష్ణ, డాక్టర్ వంశీధర్, డాక్టర్ ఎం.ఉజ్వలచౌదరి పాల్గొని వైద్యపరీక్షలు అందించారు. అనంతరం ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు అందున్న డాక్టర్ వంశీధర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య కృష్ణ, డిప్యూటీ తహాశీల్దారు తన్నీరు వెంకటేశ్వరరావు, ఎపిఒ సుధాకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షుడు సయ్యద్ మసూద్‌అలీ, పంచాయతీ సెక్రటరీ రామరావు, సిహెచ్ఒ సాంబశివరావు, సయ్యద్ అక్బర్‌బాషా, వైద్యసిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

షటిల్ పోటీలు

శింగరాయకొండ : ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా శింగరాయకొండలో గత మూడు రోజులుగా ఆడుదాం ఆంధ్రలో భాగంగా షటిల్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు బాలురు, బాలికల జట్టు హోరాహోరీగా తల బడుతున్నారు. బాలుర విభాగంలో టంగు టూరు మండలం వర్సెస్ శింగరాయకొండ మండలం జట్లు ఫైనల్స్‌కు చేరాయి. బాలికల విభాగంలో టంగుటూరు, వెన్నూరు జట్లు ఫైనల్స్‌కు చేరాయి. క్రికెట్ విభాగంలో టంగుటూరు, శింగరాయ కొండ జట్లు ఫైనాల్స్‌కు చేరినట్లు ఆడుదాం ఆంధ్ర కొండపి నియోజకవర్గ కోఆర్డినేటర్ పి. అశోక్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంషీర్, మురళి, చంద్రశేఖర్, వెంకట్రావు, శ్రీను, రమేష్, సుభాషిణి, రమేష్, శ్రీదేవి, కరుణ్‌కుమార్, మాల్యాద్రి, కిరణ్, సుల్తాన్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపిడిఒ జమిఉల్లా, డిప్యూటీ తహాశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు పోటీలను తిలకించారు.

దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి

బాపట్ల జిల్లా : జర్నలిస్టుల ఇళ్ల స్థలాల దరఖాస్తుల విచారణను తహాశీల్దార్లు తక్షణమే పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్.శ్రీధర్ తెలిపారు. జర్నలిస్టు ఇళ్ల స్థలాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ శనివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. తొలుత ప్రభుత్వ భూమి గుర్తించాలన్నారు. లేకుంటే ప్రైవేట్ స్థలాలను ఎంపిక చేయాలన్నారు. గుర్తించిన ఆ భూమికి సంబంధించిన విలువను నిర్ధారించి నివేదిక తయారు చేయాలన్నారు. విచారణ పూర్తి చేసిన దరఖాస్తులపై సోమవారం నాటికి నివేదిక అంద జేయాలని ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఒలు, సమాచార శాఖ సహాయ సంచాలకులు,తహాశీల్దారు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే బీసీల అభివృద్ధి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

టిడిపి హయాంలోనే బీసీలు అభివృద్ధి చెందినట్లు మాజీ ఎమ్మెల్యే, టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎన్. విజయకుమార్ తెలిపారు. టిడిపి, జనసేన ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సు శనివారం నిర్వహించారు ఈసందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ టిడిపి బీసీలే వెన్నుముక అని తెలిపారు. వైసిపి ప్రభుత్వం బీసీల కోసం ఒక్క పథకం కూడా ప్రవేశ పెట్టలేదన్నారు. ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని అన్ని విధాలా మోసం చేసారని విమర్శించారు టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా బీసీలకు ద్రోహం చేసిందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్ ,ఉప్పుగుండూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు కాట్రగడ్డ చంద్రబాబు , బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి సెల్వం , బాపట్ల పార్లమెంట్ ఎస్‌టి సెల్ అధ్యక్షుడు శ్రీనివాసరావు , మండల ప్రధాన కార్యదర్శి కాకర్ల వరప్రసాద్ , మండల కోశాధికారి మెట్టు సుబ్బయ్య , ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు తెలగతోటి జాన్సన్ జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి కోటేశ్వరరావు, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయకుమార్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఉద్యోగ అవకాశాలు
విలేకర్లు కావలెను
ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు కింది మండలాలకు విలేకరులు కావలెను.
విద్యార్హత: ఇంటర్, ఆ పైన..
విలేకరులు కావాల్సిన కేంద్రాలు:
ప్రకాశం జిల్లాలో
• ఒంగోలు • ఒంగోలు క్రైం • తర్లుపాడు • రాచర్ల • మర్రిపూడి • తాళ్లూరు
బాపట్ల జిల్లాలో
• పిట్టలవానిపాలెం • వేమూరు • అమర్తలూరు • కారంచేడు • చినగంజాం..
ప్రాథమిక అర్హతలు :
• తెలుగులో స్పష్టంగా రాయగల నైపుణ్యం
• జిల్లా, రాష్ట్ర రాజకీయాలపై ప్రాథమిక అవగాహన
• కంప్యూటర్ తెలుగు టైపింగ్
• ఏదైనా తెలుగు పత్రికలో ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత..
ఆసక్తిగల వారు జనవరి 31వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో రాత పరీక్ష, ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి ఒంగోలు
ఎడిషన్ కార్యాలయం, హర్షిణి కాలేజి పక్కన, ఏడుగుండ్లపాడు గ్రామం, మద్దిపాడు మండలం.
సంప్రదించాల్సిన నెంబర్లు
9490099239, 9704363393